గోవర్ధన్‌కు ఉత్తమ సోషల్ వెల్ఫేర్ అవార్డు

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌కు ఉత్తమ సోషల్ వెల్ఫేర్ అవార్డు అందజేస్తున్న మంత్రి సీతక్క, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య తదితరులు.

- పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 3

పారిశుధ్య సిబ్బందికి సత్కారం

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 3: పెద్దఅంబర్‌పేటలో మున్సిపల్ చైర్‌పర్సన్ జయశ్రీ, వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య సిబ్బందికి సేఫ్టీ కిట్లు పంపిణీ చేసి, సన్మానించారు. 10 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.కోటి విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు విద్యారెడ్డి, అనురాధ, అర్చన, కృష్ణారెడ్డి, రాజేందర్ ముదిరాజ్, హరిశంకర్ ముదిరాజ్, డీఈఈలు శివానందం, సుమంత్, మేనేజర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయండి

ఆమనగల్లు, డిసెంబర్ 3: దళితబంధు యూనిట్లకు నిధులు విడుదల చేయాలని ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిషత్ ఆవరణలో ఉన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి దళితుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా దళితబంధు యూనిట్లకు నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ సుభాశ్, బీఆర్‌ఎస్ నాయకులు సాయిలు, బాలస్వామి, నాయకులు శివకుమార్, యాదయ్య, రంజిత్, విక్రమ్, దేవేందర్, మహేశ్, గణేశ్‌నాయక్, యాదయ్య, భీంజినాయక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పోలీసులు స్నేహభావంతో మెలగాలి

ఆమనగల్లు, డిసెంబర్ 3: పోలీసులు ప్రజలతో స్నేహభావంతో ఉండాలని శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌ను అడిషనల్ డీసీపీ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందితో వివిధ అంశాలపై మాట్లాడి పలు సలహాలు, సూచనలు చేశారు. అదేవిధంగా శాంతి భద్రతల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్‌ఐ వెంకటేశ్ ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 3 : శంకర్‌పల్లి మున్సిపల్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశలకు జీతాలు చెల్లించాలని వినతి

యాచారం, డిసెంబర్ 3 : ఆశ వర్కర్లకు సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారిణికి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు బ్రహ్మయ్య, చందూనాయక్ మాట్లాడుతూ..ఆశవర్కర్లతో లెప్రసీ సర్వేలు చేయించొద్దని.. గతంలో చేసిన సర్వేలకు సంబంధించిన పెండింగ్ డబ్బులను చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు ముక్తాబాయ్, స్వరూప, శోభ, అలివేలు, మమత, గిరిజ, ప్రమీల, లలిత పాల్గొన్నారు.

కొబ్బరికాయల విక్రయానికి వేలం

కడ్తాల్, డిసెంబర్ 3 : తలకొండపల్లి మండలం, రాంపూర్ గ్రామంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరాలయ ఆవరణలో... మంగళవారం కొబ్బరికాయలు, తీర్థప్రసాదాలను విక్రయించేందుకు వేలం పాట నిర్వహించారు. 2024-25ఏడాదికిగాను ఆలయ ఆవరణలో టెంకాయలు, ప్రసాదాలను అమ్మేందుకు ఆలయ ఈవో స్నేహలత, చైర్మన్ పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేలం పాటలో నలుగురు పాల్గొన్నారు. టెంకాయల వేలం పాటను రూ.55 వేలకు వీరాంజనేయులు, తీర్థప్రసాదాలను విక్రయించేందుకు మల్లేశ్ రూ.51 వేలం పాట పాడి దక్కించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాసాచారి, యాదయ్య, మాజీ ఎంపీటీసీలు వెంకటయ్య, యాదయ్య, నాయకులు కృష్ణారెడ్డి, హరిమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

బీఆర్‌ఎస్ నాయకులు అనంతరెడ్డి, నర్సింహారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి, పార్టీ సీనియర్ నేత నర్సింహారెడ్డి

మొయినాబాద్, డిసెంబర్ 3 : హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి, నాయకుడు కొత్త నర్సింహారెడ్డి ఆరోపించారు. వరుసగా హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలపై మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ రహదారి విస్తరణ పనులపై ఏ మాత్రం చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. గ్రీన్ ట్రిబునల్ పేరుతో రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయని ఆరోపించారు. రహదారిపై ప్రమాదాలు జరిగి అనేక మంది మృత్యువాత పడుతున్నా ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడంతో బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు మొదలు పెట్టి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎంపీ రావూఫ్, సుధాకర్‌యాదవ్, జయవంత్, వెంకట్‌రెడ్డి, పి.జగన్‌మోహన్‌రెడ్డి, రాజు, మాణిక్‌రెడ్డి, షాబాద్ ప్రవీణ్, భాస్కర్, చిన్న, రవికుమార్, అంజాద్, కయ్యూం, రాజు, షరీఫ్, షఫీ, నరసింహ పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి ప్రాణత్యాగం మరువలేనిది

శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ తదితరులు

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 3: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంతాచారి ప్రాణత్యాగం మరువలేనిదని మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎస్ నటరాజ్ అన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, నాయకులు అశోక్, శరత్‌కృష్ణ, సందీప్‌సింగ్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, హన్మంత్, శ్రీనివాస్, సత్యం, శేఖర్, సంజూనాయక్, ప్రవీణ్, శివ, నవీన్, తేజ, సాయితేజ, శివనాయక్, జగన్ పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్ : మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు విద్యార్థి శ్రీకాంతాచారి ప్రాణత్యాగం మరువలేనిదని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతిని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన శ్రీకాంతాచారి చిత్రపటానికి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు లక్ష్మణాచారి, మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు పాండూనాయక్, శ్రీనూనాయక్, రామచంద్రయ్య, మహేశ్, వెంకటేశ్, అంజి, శ్రీను, కృష్ణ, కుమార్, అమృతం పాండు, దేవా, మల్లేశ్, వెంకటేశ్, సూర్య, బన్నీ, యాదయ్య, కిషన్, నగేశ్, రాజేశ్, సక్రు, జగన్, వినోద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విశ్వకర్మ సంఘం..

యాచారం : తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని యాచారం మండల కేంద్రంలో మంగళవారం విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌చారి, వెంకటేశంచారి, సద్గునాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

తుర్కయాంజాల్, డిసెంబర్ 3: నూతన ఆవిష్కరణలతో సృజనాత్మకతను పెంపొందించుకోవాలని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, డీఆర్డీవో మాజీ చైర్మన్ జి.సతీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలోని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో ఇన్‌స్పైర్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సతీశ్‌రెడ్డి పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టెమ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకొని నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఎస్సీ-ఇస్రో పబ్లిక్ ఔట్ రీచ్ డివిజన్ హెడ్ డా.శ్రీనివాస్, ఫినాక్ ప్లస్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో ప్రభాకరరావు, డీఆర్డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరబ్రహ్మం, శాస్త్రీయ వ్యోమగామి అభ్యర్థి జాహ్నవి దంగేటి, పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సంగమేశ్వర గుప్తా, చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

పశు పోషణలో జాగ్రత్తలు పాటించాలి

శిబిరంలో పాల్గొన్న మండల పశు వైద్యాధికారి భానూనాయక్

కడ్తాల్, నవంబర్ 3: పాడి రైతులు పశు పోషణలో జాగ్రత్తలు పాటించాలని మండల పశు వైద్యాధికారి భానునాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామంలో తెలంగాణ పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంతానోత్పత్తి శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి ఆవులను నిశితంగా పరిశీలించారు. అందులో 16 ఆవులకు సాధారణ చికిత్సలు, 28 ఆవులకు గైనకాలజీ, 8 రిపీట్ బ్రీడర్ కేసులు, 4 కృత్రిమ గర్భధారణ కేసులు, 12 గర్భానికి సంబంధించిన కేసులను గుర్తించామని, 25 దూడలకు నులి పురుగుల నివారణ మందులు వేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మయ్య, జేవీవోలు, వీఏలు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి

ఇబ్రహీంపట్నం రూరల్, డిసెంబర్ 3 : శ్రీకాంతాచారి ఆత్మబలిదానం చేసి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారని.. అతడి త్యాగం వృథా కాలేదని బీఆర్‌ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావు, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు రాజు అన్నారు. మంగళవారం శ్రీకాంతాచారి వర్ధంతిని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి శ్రీకాంతాచారి ఊపిరి పోశారన్నారు. ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ఉన్న అమర వీరుల స్థూపం వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ నాయకులు శేఖర్‌గౌడ్, అరవింద్, మహేశ్, వీరేశ్, కరుణాకర్, యుగేందర్, రవి, కిరణ్, సురేశ్ పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

సమావేశంలో మాట్లాడుతున్న ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి స్వరూప

ఆమనగల్లు, డిసెంబర్ 3: రాజీయే రాజమార్గం అని ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో డిసెంబర్ 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంపై జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప మంగళవారం పోలీసులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప సూచించారు. కార్యక్రమంలో ఏపీపీ కార్తిక్, ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల్, సీఐలు ప్రమోద్‌కుమార్, జగదీశ్, శివప్రసాద్, ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్, ఎస్‌ఐలు వెంకటేశ్, శ్రీకాంత్, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో కొత్త రేషన్ కార్డులు ఏవి..?

బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్

డిప్యూటీ తహసీల్దార్ మధుకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్ తదితరులు

షాబాద్, డిసెంబర్ 3: ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం ఇస్తామన్న కొత్త రేషన్ కార్డులు ఏమయ్యాయని బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు లంబాడి కిరణ్‌కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం షాబాద్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి నిరసన తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలపై డిప్యూటీ తహసీల్దార్ మధుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావొస్తున్నా ఇప్పటివరకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకపోవడం ఏంటని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అవసరమయ్యే రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోతే పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, మాణెయ్య, రాము, మహేందర్, సతీశ్‌రెడ్డి, రాజీవ్‌రెడ్డి, మహేందర్, రవిగౌడ్ తదితరులున్నారు.

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

తుర్కయాంజాల్, డిసెంబర్ 3 : హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భాజపా ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జి నోముల దయానంద్ గౌడ్ అన్నారు. మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ ఎస్‌ఎస్‌ఆర్ గార్డెన్స్‌లో బీజేపీ ప్రజాయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం అసెంబ్లీ కన్వీనర్ యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా నోముల దయానంద్‌గౌడ్ హాజరై గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు.

కుష్ఠు బాధితులకు పాదరక్షల పంపిణీ

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 3 : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ పరిధి పసుమాముల సంతోష్‌నగర్ లెప్రసీ కాలనీలో కుష్ఠు వ్యాధి బాధితులకు జిల్లా లెప్రసీ వైద్యాధికారి పాపారావు సమక్షంలో లెప్రా సొసైటీ సంస్థ ప్రతినిధులు పాద రక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పారా మెడికల్ ఆఫీసర్ సులోచన, యాదగిరి, బాబురావు, శాంతిరాజు, స్లాప్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్, కాలనీ ప్రతినిధులు పుల్లయ్య, పెంటయ్య, అజీజ్, ప్రమీల పాల్గొన్నారు.

మల్లన్న ఆలయానికి విరాళం

షాబాద్, డిసెంబర్ 3: దేవాలయాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని సాయిరెడ్డిగూడ మల్లన్న దేవాలయ కమిటీ సభ్యుడు గోపాల్ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ మల్లన్న దేవాలయ అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన రాజీవ్‌రెడ్డి తనవంతు సహాయంగా రూ.50వేలు విరాళంగా అందజేశారు.

డ్వాక్రా మహిళలకు కోడి పిల్లలను అందజేస్తున్న అధికారులు

డ్వాక్రా సంఘాలకు నాటు కోడి పిల్లలు పంపిణీ

మంచాల, డిసెంబర్ 3: డ్వాక్రా సంఘాల మహిళలకు మండల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం నాటు కోడి పిల్లలను ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ప్రసాద్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డ్వాక్రా సంఘాల్లోని మహిళలు గ్రామాల్లో నాటు కోళ్ల పెంపకం కోసం ప్రభుత్వం తగిన ప్రోత్సాహన్ని అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో డీపీఎం విలాస్ రావు, ఏపీఎం శోభ, సంఘం సభ్యురాలు లక్ష్మి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మంచాల, డిసెంబర్ 3 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈ ఘ టన మంచాల ఠాణా పరిధిలోని లింగంపల్లి గేటు సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. మంచాల ఎస్‌ఐ లాలయ్య కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా నారాయణపూర్ మండలంలోని కడీలబాయితండాకు చెందిన కాట్రోత్ మహేశ్ (22) ఇబ్రహీంపట్నం నుంచి టీఎస్30జే6038 పల్సర్ మోటర్ సైకిల్‌పై స్వగ్రామానికి వెళ్తుండగా లింగంపల్లిలో పౌల్ట్రీఫారంలో కోళ్ల దాణాను దింపిన డీసీ ఎం వాహనం తిరిగి ఇబ్రహీంపట్నానికి వెళ్తూ లింగంపల్లి గేటు మూలమలుపు వద్ద అతివేగంగా వెళ్తూ ఎదురుగా వస్తున్న మహేశ్ బైక్‌ను ఢీకొట్టడంతో అతడు అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభు త్వ దవాఖానకు తరలించి.. తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బస్సు ఢీకొని గుర్తు తెలియని యువకుడు..

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 3 : హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని యువకుడు మృతిచెందాడు. అబ్దు ల్లాపూర్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే మార్గంలో మండలంలోని బాటసింగారం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద సుమారు 30 నుంచి 35 ఏండ్ల వయసున్న గుర్తు తెలియని యువకుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఆ వెనుకే అతివేగంగా వచ్చిన ఆర్టీసీ అద్దె బస్సు కూడా అతడిపై నుంచి వెళ్లడంతో అక్కడిక క్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శంకర్‌పల్లిలో 2కే రన్

2కే రన్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్, కమిషనర్ శ్రీనివాస్

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 3 : శంకర్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధి ఇంద్రారెడ్డి చౌరస్తా నుంచి బీడీఎల్ (భారత్ డైనమిక్ లిమిటెడ్) చౌరస్తా వరకు 2కే రన్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు లెప్రసీ సర్వే డబ్బులు చెల్లించాలి

షాబాద్, డిసెంబర్ 3: ఆశ కార్యకర్తలకు లెప్రసీ సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చందనవెల్లి ప్రభుత్వ దవాఖానలో ఆశ కార్యకర్తలకు లెప్రసీ సర్వే చేసిన డబ్బులు వెంటనే చెల్లించాలని వైద్యసిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశ వర్కర్లందరికీ లెప్రసీ సర్వే చేయాలని జిల్లా అధికారులు చెబుతున్నారని, లెప్రసీ గురించి ట్రైనింగ్ ప్రారంభించారని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. గతంలో లెప్రసీ సర్వే చేసిన డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తల సమస్యలపై బుధవారం జరగబోయే కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దవాఖాన ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

విద్యార్థులను సత్కరిస్తున్న మండల విద్యాధికారి పాండు, ఉపాధ్యాయులు

ఆమనగల్లు, డిసెంబర్ 3: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో దివ్యాంగులకు మండల విద్యాధికారి పగిడిపాల పాండు ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎంఈవో పాండు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తదనంతరం రోజువారీ జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర అనే అంశంపై వివిధ వస్తువులు తయారు చేసి రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు ఎంపికైన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులైన సునీల్, అజయ్‌లను దీనికి సహకరించిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బాలనాగయ్యను మంగళవారం పాఠశాల ఆవరణలో ఎంఈవో పాండు ప్రత్యేకంగా అభినందించి విద్యార్థులకు శాలువా, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామస్వామి. కృష్ణయ్య, అశోక్‌రెడ్డి, ఆచారి, మాధవి, మధుకర్, సుదాకార్, రమాదేవి, కుసుమలత, మెర్సీలియా, మాలతి, వనిత, పద్మ, సల్మాన్‌రాజ్ ఉన్నారు.

అంధుల ఆశ్రమంలో..

ఇబ్రహీంపట్నం రూరల్ : అంగ వైకల్యంతో ఉన్నామని ఎవరూ అధైర్య పడొద్దని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అధ్యక్షురాలు లతరాజా అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలోని అంధుల ఆశ్రమంలో దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళల సంరక్షణ కోసం షీటీమ్స్

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీటీమ్స్ సభ్యులు

షాద్‌నగర్‌రూరల్, డిసెంబర్ 3 : మహిళలకు రక్షణ కల్పించడం కోసం షీటీమ్స్ పనిచేస్తున్నాయని షీటీమ్ సభ్యులు ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం గురుకుల విద్యార్థినులకు తెలిపారు. కమ్మదనం గురుకుల విద్యార్థినులకు పోక్సోయాక్ట్, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆత్మ సైర్థ్యంతో లక్ష్యం దిశగా పయనించాలన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్స్ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 3 : మండలంలోని ఆలూర్ గేట్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళవారం చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్ బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట ఆలూర్ మాజీ సర్పం చ్ విజయలక్ష్మీ నర్సింహులు, గ్రామస్తులు ఉన్నారు.

మామిడి తోటలో జాగ్రత్తలు తీసుకోవాలి

మంచాల, డిసెంబర్ 3: మామిడి తోటలు పూత దశకు వచ్చే సమయంలో రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి అధిక దిగుబడి పొందాలని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సురేశ్ అన్నారు. మంగళవారం మంచాల మండలం వివిధ గ్రామాలకు చెందిన రైతులకు ఉద్యానవన పంటల సాగుపై మంచాల రైతు వేదికలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ.. మామిడి పూత సమయంలో వాతావరణంలో వచ్చే మార్పుల వలన పూత ఎక్కువగా రాలుతుందని, వాటి నివారణకు థైమిథోక్జం మందును లీటర్ నీటిలో 3గ్రాములు కలిపి మామిడి చెట్లకు పిచికారీ చేయాలని అన్నారు. రైతులు ఆయిల్‌ఫామ్ తోటల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అధిక సబ్సిడీలు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన వన ఏడీఏ అనురాధ, డీడీ ముత్యాలు, ఉద్యానవన శాఖ అధికారి నవీణ, మంచాల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

గొర్రెల దొంగలకు రిమాండ్

మాడ్గుల, డిసెంబర్ 3 : గొర్రెల దొంగలను పోలీస్‌లు హైదరాబాద్‌లో మంగళవారం పట్టుకొని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు మాడ్గుల సీఐ జగదీశ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే నవంబర్ 4వ తేదీన మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంచన కరుణాకర్, గొర్రెల ఫామ్‌లో 28 గొర్రెల దొంగతనం జరిగింది. దర్యాప్తు చేపట్టిన పోలీస్‌లు దొంగలను పట్టుకొని వారి వివరాలు వెల్లడించారు. బడుగు రాజేంద్ర రాజమండ్రి వాసి, షేక్ వలి రాజమండ్రి వాసి, యంజాల సాయికుమార్ ఆంధ్రప్రదేశ్ వాసిగా గుర్తించారు.

జాతర ఆదాయం రూ.12లక్షలు

మంచాల, డిసెంబర్ 3: మండల పరిధిలోని ఆరుట్ల గ్రామ సమీపంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర కార్తిక పౌర్ణమి నవంబర్ 15నుంచి అమావాస్య డిసెంబర్ 1వరకు కొనసాగగా, భక్తుల నుంచి రూ.12లక్షల 29వేలు వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారి ఈవో శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం తెలిపారు. బుగ్గ దేవాలయ అభివృద్ధి కోసం భక్తుల నుంచి వచ్చిన విరాళాలు రూ.8లక్షల 25వేలు, వాహనాల పార్కింగ్ కోసం 2లక్షల 1వెయ్యి, లడ్డు ప్రసాదం విక్రయానికి రూ.లక్షా50వేలు, జాతరలో దుకాణాల నుంచి వచ్చిన ఆదాయం రూ.32వేలు, హుండీ ఆదాయం రూ.15వేల 269 భక్తుల నుంచి ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు యాదయ్య, రమణారెడ్డి, వెంకటేశ్, సురేశ్, రమేశ్ పాల్గొన్నారు.

నేడు ప్రమాణ స్వీకారం

ఆమనగల్లు, డిసెంబర్ 3 : ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు నేడు (బుధవారం) ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామానికి చెందిన యాట గీత చైర్‌పర్సన్‌గా, వైస్ చైర్మన్‌గా కడ్తాల్ పట్టణానికి చెందిన గూడూరు భాస్కర్‌రెడ్డి, 16 మంది డైరెక్టర్లు నియమితులయ్యారు. ఈ పాలకవర్గం ఆమనగల్లులోని శ్రీలక్ష్మి గార్డెన్‌లో ప్రమాణ స్వీకారం చేయనుండగా, ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి హాజరు కానున్నట్లు చైర్‌పర్సన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.